క్లుప్తంగా

29 నుంచి జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు

చేజర్ల: ఈ నెల 29వ తేదీ సోమవారం నుంచి మండలంలో జగనన్న లేఅవుట్లకు సంబంధించి ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అన్ని సచివాలయాల్లో జరుగుతుందని ఈఓపీఆర్డీ రామయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శులు జాయింట్ సబ్ రిజిస్ట్రార్లుగా వ్యవహరించనున్నారని తెలిపారు.

'విద్యా జ్యోతి' స్కాలర్ షిప్‌లు



విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న కెనరా బ్యాంకు మేనేజరు

ఆత్మకూరు: బాలికల అక్షరాస్యతను పెంపొందించాలనే సదుద్దేశంతో విద్యా జ్యోతి పథకం ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు పట్టణంలోని కెనరా బ్యాంకు మేనేజరు వన్నె హనుమంతురావు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా శనివారం పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. మేనేజర్ మాట్లాడుతూ 5, 6, 7 తరగతులు చదివే విద్యార్థినులకు రూ.2,500 చొప్పున, 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థినులకు రూ.5,000 చొప్పున ఈ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు డి పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ

ఆత్మకూరు: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో ఏపీఎస్పీడీసీఎల్ సంస్థ విద్యుత్ సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు ఆత్మకూరు విద్యుత్ శాఖ డీఈఈ బి జనార్దన్ శనివారం తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వార్షిక ఆదాయం, అవసరాలు, రిటైల్ ధరల మేరకు సవరించిన విద్యుత్ చార్జీలు, తదితర అంశాలపై ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ డీఈఈ కార్యాలయంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజలు అభిప్రాయాలు తెలపాలని ఆయన కోరారు.

మహాలక్ష్మమ్మ సేవలో ఎమ్మెల్యే దంపతులు



ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దంపతులు

అల్లూరు: మండలంలోని తూర్పు గోగులపల్లి నడుమూరులో శుక్రవారం రాత్రి జరిగిన మహాలక్ష్మమ్మ అమ్మవారి గ్రామోత్సవంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలం సాయికుమార్, సర్పంచ్ తోట మహాలక్ష్మి, నాయకులు తోట శ్రీనివాసులు, సూరిశెట్టి సురేష్, సూరిశెట్టి వెంకట సుబ్బయ్య, గోళ్ల ఆదాము, కత్తి రాఘవేంద్ర, సూరిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.9 కోట్లతో రోడ్డు నిర్మాణం

- నేడు పనులకు విక్రమ్‌రెడ్డి, రాజారెడ్డి భూమి పూజ

ఆత్మకూరు/ఉదయగిరి: రహదారులు, భవనాలశాఖ ద్వారా ఆత్మకూరు–వింజమూరు రహదారి పనుల మరమ్మతులు, పలు చోట్ల నూతన రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, ఉదయగిరి, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం పనులకు భూమి పూజ చేయనున్నారు. రూ.9 కోట్లతో మంజూరైన ఈ రోడ్డు పనులు నెల్లూరుపాళెం సబ్‌స్టేషన్ సమీపంలో ఉదయం 11 గంటలకు రోడ్డు పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని కోరారు.

జాగ్రత్తలతో ప్రమాదాలు దూరం



సోమశిల: వాహనాలు నడిపే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగకుండా అరికట్టవచ్చునని, వాహనచోదకులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతసాగరంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బైక్, ఆటో ర్యాలీలను ఎమ్మెల్యే మేకపాటి జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించే నడపాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ వాహనాలను నడపవద్దని సూచించారు. ఆత్మకూరు ఎంవీఐ రాములు, సీఐ జీ వేణు, ఎస్సై సూర్యప్రకాష్, జెడ్పీటీసీ రాపూరు వెంకట సుబ్బారెడ్డి, బట్రెడ్డి జనార్దన్‌రెడ్డిలు ఉన్నారు.

జగనన్నతోనే మహిళా సాధికారత సాధ్యం

- ఆసరాతో మహిళా సంఘాలకు ఊతం
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



మహిళలకు నాలుగో విడత ఆసరా నమూనా చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బిట్రగుంట: ప్రతి మహిళను లక్షాధికారిణి చేయడంతో పాటు మహిళా సాధికారతకు పెద్దపీట వేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. బోగోలు ఎంపీడీఓ కార్యాలయంలో నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు అందమైన రంగవల్లులు, స్వయం ఉపాధి రంగాలతో సాధించిన ప్రగతిని సూచించే స్టాల్స్, మంగళ హారతులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతలుగా ఆసరా రూపంలో స్వయం సహాయక సంఘాల రుణాలను వడ్డీతో సహా పూర్తిగా జమ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు మోసంతో రుణాల ఊబిలో కూరుకుపోయి, బ్యాంక్‌ల్లో పరపతి కోల్పోయిన పొదుపు సంఘాలను ఆదుకునేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ పథకం కింద 2019 ఏప్రిల్ నాటికి మహిళలు తీసుకున్న రుణాలను ప్రభుత్వమే చెల్లించే విధంగా నాలుగు విడతలుగా 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు రూ.25,571 కోట్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అందులో ఒక్క బోగోలు మండలంలోనే నాలుగో విడత కింద 750 పొదుపు సంఘాలకు రూ.5.56 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. పిల్లలను చదివించుకునే తల్లులకు 'అమ్మ ఒడి'తో పాటు చేయూత, ఆసరా, సున్నా వడ్డీ తదితర పథకాలతో అక్క చెల్లెమ్మలకు ఆర్థిక స్వావలంబన అందించినట్లు వివరించారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో కూడా మహిళలంతా మళ్లీ వైఎస్సార్‌సీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

జగన్ కోసం జనం సిద్ధం

రాష్ట్రంలో రానున్న ఎన్నికలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ ఎన్నికల శంఖారావం పూరిస్తూ రూపొందించిన 'సిద్ధం' ఫ్లకార్డులను సభలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు ప్రదర్శించగానే మహిళలు జైజగన్ నినాదాలతో హోరెత్తించారు. జనం కోసం జగన్, జగన్ కోసం జనం సిద్ధంగా ఉన్నారంటూ అభిమానంతో నినాదాలు చేశారు.



మహిళా సాధికారతను సూచించేలా రూపొందించిన రంగవల్లులు

కార్యక్రమంలో తహసీల్దార్ హేమంత్, ఎంపీడీఓ సుబ్బారావు, ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ సభ్యురాలు మద్దిబోయిన కీర్తన, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్ పందిపాటి అనిత, నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ స్ఫూర్తి ప్రదాత వైఎస్ జగన్



పొదుపు మహిళలకు వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి తదితరులు

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

కొండాపురం: ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి దేశానికే సంక్షేమ స్ఫూర్తి ప్రదాతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలుస్తున్నారని ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కుల పంపిణీ చేపట్టారు. రాజారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పలు రకాల పథకాలను ప్రవేశ పెట్టిందే వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన తనయుడు జగమోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. గతంలో 600 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన చంద్రబాబు ఒక్క పథకం కూడా మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రవేశ పెట్టలేదన్నారు. పొదుపు మహిళలకు జీరో వడ్డీ కింద రీయింబర్స్‌మెంట్ పథకాన్ని చంద్రబాబు ఎగనామం పెడితే.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఠంఛన్‌గా జమ చేశారన్నారు. విద్య ద్వారా పేదలు మంచి భవిష్యత్ సాధించవచ్చని ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలలకు దీటుగా ఇంగ్లిష్ మీడియం విద్యను తీసుకువచ్చి పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ, జగనన్న కాలనీలు, రైతులు, కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాలకు సీఎం ఆదర్శంగా నిలిచారన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది మేకపాటి సోదరులేనని, తమ సొంత నిధులతో నవోదయ, కస్తూర్బా, కళాశాలను తెచ్చిన ఘనత తమదేనన్నారు. ప్రజలకు తమ సొంత నిధులతో సహాయ పడతామే తప్ప తమ వద్ద ఎలాంటి నీచ రాజకీయాలు ఉండవన్నారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. మండలంలో నాల్గో విడతలో 695 డ్వాక్రా సంఘాలకు సంబంధించి 6,959 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.7.19 కోట్లు అందించారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మనోహర్ , వైఎస్సార్‌సీపీ యువనేత మేకపాటి అభినవరెడ్డి, ఎంపీపీ బొడ్డు అనూరాధ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రవీంద్ర, జేసీఎస్ కన్వీనర్ యారం నరసింహరావు, మాజీ కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ మద్దూరు బాబు, సర్పంచ్‌లు పరుచూరి మాల్యాద్రి, దార్ల గోపి, విడవలపాటి మాల్యాద్రి, మల్లికార్జున, గొట్టిగుండాల ఎంపీటీసీ వేమిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, నాయకులు ఇరగల భాస్కర్‌రెడ్డి ఎడ్లపల్లి వెంకటరమణయ్య, ఎరజాల మాల్యాద్రి, బొడ్డు మాధవరెడ్డి, కమలాకర్, గోరంట్ల నరసింహరావు, సీరెళ్ల చంద్రయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ఎంపీడీఓ శేషసాయి, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన మంచిని చూసి ఓటేయండి

- పచ్చబ్యాచ్ మాటలు నమ్మి మోసపోవద్దు
- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



వింజమూరు బీసీ కాలనీలో గడప గడపలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వింజమూరు(ఉదయగిరి): ఈ 57 నెలల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మీకు చేసిన మేలు చూసి మరోసారి ఆయనకు మద్దతుగా నిలవాలని, పచ్చబ్యాచ్ మాయలో పడి మరోసారి మోసపోవద్దని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. వింజమూరులో శనివారం 5వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముందుగా బీసీ కాలనీలో చౌడేశ్వరీ దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వంలో వారికి డీబీటీ ద్వారా అందిన నగదు సహాయం తెలియజేసే బుక్‌లెట్‌ను అందించారు. ప్రభుత్వం ద్వారా అందిన వివిధ పథకాలపై ఆరా తీశారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ సీఎం కూడా నేరుగా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయలేదన్నారు. అవినీతి లేకుండా నేరుగా అర్హులకు, పార్టీలకు అతీతంగా ప్రతి పథకం అర్హతే ప్రామాణికంగా అమలు చేశారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా గమనించి వచ్చే ఎన్నికల్లో ఓటు చేయాలని సూచించారు. టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయని విమర్శించారు. అనంతరం బీసీ కాలనీలో అనారోగ్యంతో బాధ పడుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త నీలం శేషయ్యను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు. కొత్త ప్రచార రథంలో బీసీకాలనీలో తిరిగారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేవునూరి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి పార్టీ నేతలు మలిరెడ్డి విజయరెడ్డి, మద్దూరి బాబు, గోపీ, సంజీవరెడ్డి, రమేష్, వినోద్, ప్రసాద్, రామిరెడ్డి, బి.విజయరెడ్డి, సర్పంచ్ సృజన, పంచాయతీ కార్యదర్శులు రమాదేవి, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- ఎంపీపీ మూలే పద్మజా



మాట్లాడుతున్న ఎంపీపీ పద్మజ

ఉదయగిరి: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మూలే పద్మజా కోరారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాఖల వారీగా మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. మండల పరిషత్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధి నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అధికారులు వాటిని పర్యవేక్షిస్తూ బిల్లులు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. గతంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు ఇప్పటి నుండే ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన వివిధ శాఖల అధికారులకు మెమోలు జారీ చేసి ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓకు సూచించారు. పలువురు సభ్యులు మ్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, బిజ్జంపల్లి ఉన్నత పాఠశాల్లో ప్రధాన సబ్జెక్ట్‌లకు ఉపాధ్యాయుల కొరత ఉందని పది పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ డీ ఈశ్వరమ్మ, డీటీ, ఫాజీహా, ఏఓ రేణుకా, ఎస్సై కె.ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి పరామర్శ



జనార్దన్‌రెడ్డిని పరామర్శిస్తున్న రాజారెడ్డి

కలిగిరి: మండలంలోని కృష్ణారెడ్డిపాళెం పంచాయతీ రాజుపాళెంకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత మద్దిరెడ్డి జనార్దన్‌రెడ్డిని మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. జనార్దన్‌రెడ్డి ఇటీవల గుండెకు సంబంధించి శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న రాజారెడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జనార్దన్‌రెడ్డిని పరామర్శించి, ఆరోగ్యం విషయంలో జాగ్రత్త ఉండాలని సూచించారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మద్దూరి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రచార ప్రధాన కార్యదర్శి అంకినపల్లి నరసింహారెడ్డి, స్థానిక నాయకులు రావుల లక్ష్మీనారాయణ రెడ్డి, చుండి మనోహర్‌రెడ్డి, చుండి వెంగళ్‌రెడ్డి, మబ్బు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ



కరటంపాడు పాఠశాలకు కంప్యూటర్, పరికరాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూరురూరల్: మండలంలోని కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1991లో పదో తరగతి చదివిన విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తాము చదివిన పాఠశాలకు కంప్యూటర్, ఇతర పరికరాలు అందించారు. తొలుత తమతో పాటు చదివిన కరటంపాడుకు చెందిన విద్యార్థి అయూబ్ ఖాన్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎంపీటీసీ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ సర్దార్, ప్రధానోపాధ్యాయులు మాలకొండలరావు, పూర్వ విద్యార్థులు గోగులపల్లి సురేష్, ఖాదర్ మస్తాన్, మహమ్మద్ ఖాన్, సందానీ, శ్రీలక్ష్మి, రమణమ్మ, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

ఆత్మకూరు: ఆత్మకూరులో ఇటీవల మృతి చెందిన నాలుగు కుటుంబాలకు సాంబశివా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కంచి పరమేశ్వరరెడ్డి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. 1వ వార్డు నరసాపురం అరుంధతీయవాడకు చెందిన అంకి కొండమ్మ, 2వ వార్డు వెంకట్రావుపల్లికి చెందిన కళ్లగుంట సుబ్బమ్మ, 21వ వార్డు ఎల్ఆర్‌పల్లికి చెందిన షేక్ కాలేషా, ఎల్ఆర్‌పల్లిలోని నాగయ్యనగర్‌కు చెందిన మస్తాన్ సాహెబ్ ఇటీవల మృతి చెందారు. ట్రస్ట్ తరఫున ఆయా కుటుంబాలను ట్రస్ట్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మున్సిపల్ కౌన్సిలర్ శివకోటారెడ్డి, మెప్మా ఆర్పీలు సుష్మ, సుజాత, శ్యామల, వలంటీరు కవిత, ట్రస్ట్ సభ్యులు కేవీ శేషారెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు



వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

జగనన్న మాట ఇస్తే.. చేస్తాడంతే

- కాపీ మేనిఫెస్టో ప్రకటించడం కాదు, ప్రజా సంక్షేమాన్ని గుర్తించండి
- హామీల అమలు చేసిన ఘనత జగనన్నదే
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సోమశిల: ప్రజా నాయకుడిగా ప్రజలకు ఒక మాట ఇస్తే దానిని నిలబెట్టుకోవాలి. 2014లో టీడీపీ అధినేత చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారన్నారు. 2019లో నవరత్నాల పేరుతో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. జగనన్న మాట ఇస్తే చేస్తాడనే నమ్మకం ప్రజల్లో విశ్వాసం బలంగా ఉందన్నారు. అనంతసాగరంలో శనివారం మధ్యాహ్నం వైఎస్సార్ ఆసరా నాల్గో విడత సంబరాలు నిర్వహించారు. తొలుత వైఎస్సార్ ఆసరా సభా ప్రాంగణం వద్ద మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి వారితో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న ఆర్థిక ప్రోత్సాహంతో తాము దుకాణాలు ఏర్పాటు చేసుకుని కుటుంబాలను అభివృద్ధి చేసుకుంటున్నామని మహిళలు ఆనందంగా తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు తాను ఇచ్చిన హామీలను విస్మరించాడని, 2019లో జగనన్న ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుంటే రాష్ట్రం అప్పుల కుప్ప అయిపోయిందని, మరో శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేసిన చంద్రబాబు తనకు అధికారం ఇస్తే జగనన్న ఇచ్చేదానికంటే అత్యధికంగా ఇస్తానంటే మోసం చేయడానికి వస్తున్నాడని చెప్పారు. రాజకీయ భిక్ష పెట్టిన కుప్పంలో ముప్పై ఏళ్లుగా ఏమీ చేయని చంద్రబాబు తనకు అధికారం ఇస్తే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందు నువ్వు అక్కడ సొంత ఇల్లు నిర్మించుకుంటే బాగుంటుందన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లోకేష్ పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ఆయన గత మే నెలలో ఒక మేనిఫెస్టో ప్రకటించారని, అందులో సంక్షేమ పథకాలన్నీ ఇప్పటికే అమలవుతున్న విషయం ప్రజలంతా గమనించారని, ఇలా కాపీ మేనిఫెస్టో కాకుండా ప్రజలకు మీరు ఏం చేస్తారో అది చెబితే బాగుంటుందన్నారు. 2014లో మహిళలకు రుణమాఫీ చేస్తామని చెప్పిన మీరు 2019 వరకు చేయకుండా వదిలేస్తే, ముఖ్యమంత్రి జగనన్న నాలుగు విడతల్లో చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.25 వేల కోట్లు అందజేశారన్నారు. మాట నిలబెట్టుకోవడం అంటే ఇదేనన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాలకు 175 గెలిపించుకోవాలన్నారు. మండలంలో 571 మంది సభ్యులకు రూ.3.58 కోట్ల వైఎస్సార్ ఆసరా నమూనా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ పాణెం శ్రీనివాసులు, మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బిజివేముల ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ శోభ, జేసీఎస్ కన్వీనర్ అంకిరెడ్డి, బెడుసుపల్లి సర్పంచ్ లక్ష్మీదేవి, బొమ్మవరం సర్పంచ్ లక్ష్మీదేవి, మంగుపల్లి మాజీ సర్పంచ్ పద్మారెడ్డి, బుట్టి సుబ్బారెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు, బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రజలంతా సుభిక్షం

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- పలు భవనాలు ప్రారంభం
- మినగల్లులో విజయీభవ యాత్ర



ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సోమశిల: జగనన్న ప్రభుత్వంలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. 2019లో మన సంక్షేమ సారథి జగనన్న ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మంచి జరిగితేనే ఓటు వేయాలని అడుగుతున్నారని, 2024లో ప్రజలంతా జగనన్నను మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. మండలంలోని మినగల్లులో శనివారం విజయీభవ యాత్రను నిర్వహించారు. తొలుత దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. జగనన్న సంక్షేమ పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా నిర్మించిన అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలను ప్రారంభించారు. బహిరంగ సభలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని, అక్క చెల్లెమ్మలకు వడ్డీ రుణమాఫీ చేస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి కల్పిస్తామంటూ అనేక హామీలను ప్రజలకు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన అనంతరం తొలి నుంచే హామీల అమలుకు శ్రీకారం చుట్టారని, కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు ఏ రోజు కూడా చెప్పిన తేదీ దాటకుండా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేశారన్నారు.

సమస్య పరిష్కారమైనట్లు లేఖ అందజేత

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకం ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా మినగల్లులో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓ మహిళకు పింఛన్ మంజూరు కావడంతో సమస్య పరిష్కారమైనట్లు ఆమెకు లేఖ అందజేశారు. ఇప్పటి వరకు మినగల్లు సచివాలయం పరిధిలో 65 సమస్యలు తెలిపితే 53 సమస్యలు పరిష్కరించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

రూ.12.75 కోట్లతో సంక్షేమాభివృద్ధి

మినగల్లు సచివాలయం పరిధిలో సంక్షేమాభివృద్ధి పనుల కింద రూ.12.75 కోట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేసినట్లు ఎమ్మెల్యే మేకపాటి వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ గ్రామంలోనే 422 మంది రైతుల 270 ఎకరాల్లో చుక్కల భూముల సమస్యలు పరిష్కారమయ్యాయని, అసైన్‌మెంట్ కింద 29.59 ఎకరాల్లో రైతులకు అందజేసినట్లు వివరించారు. అక్కచెల్లెమ్మలను ఆర్థికంగా బలవంతులను చేసి కుటుంబాలను పేదరికం నుంచి బయట పడేలా చేశారని, అలాంటి ముఖ్యమంత్రిని ప్రజలంతా మళ్లీ ఆశీర్వదించి 175కు 175 స్థానాల్లో విజయం సాధించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కేతా రామకృష్ణారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ పాణెం శ్రీనివాసులు, నాయకులు కార్తీక్, రమణారెడ్డి, ప్రజాప్రతినిధులు, భారీ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూలే కుటుంబానికి పరామర్శ

వరికుంటపాడు: మండలంలోని జి.కొండారెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత మూలే వీరారెడ్డి తల్లి కోటమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వ యకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శనివారం ఆ గ్రామానికి చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం వీరారెడ్డిని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులున్నారు.

'తహసీల్దార్ న్యాయం చేయడం లేదు'

కావలి: గడిచిన 50 ఏళ్లుగా తమ కుటుంబం సాగు చేసుకుంటున్న భూమికి నకిలీ పాస్ పుస్తకాలు సంపాదించి ఆక్రమించిన వ్యక్తి నుంచి తమ పొలాన్ని తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పినా కొండాపురం తహసీల్దార్ న్యాయం చేయడం లేదని బాధితుడు కారుమంచి బ్రహ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కావలిలో ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతు మాట్లాడుతూ కొండాపురం మండలం సాయిపేట సర్వే నంబరు 784లో సీజేఎఫ్ఎస్ కింద 1972లో ఇచ్చారన్నారు. తన తండ్రి, తన నానమ్మ పేర్లతో 3.80 ఎకరాల భూమికి మండలంలోని యర్రబాళెంకు చెందిన బోనముక్కల సుబ్బారెడ్డి, ఆయన కుమార్తె బిజ్జం పెద్దవెంగమ్మ పేరు మీద నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించుకుని సాగు చేసుకుంటున్నారు.

తెగిపడిన 11కేవీ విద్యుత్ వైర్లు

- రెండు గొర్రెల మృతి

మర్రిపాడు: మర్రిపాడులోని హెచ్‌పీ గోడౌన్ సమీపంలో శనివారం 11 కేవీ విద్యుత్ వైర్లు తెగిపడి గంగినేని తిరుపతినాయుడుకు చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయి. జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది తెగిపడిన విద్యుత్ వైర్లకు మరమ్మతులు చేపట్టారు.